పీసీపీఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీతో సమీక్షిస్తున్న డీఎంహెచ్‌వో కళావతీబాయి

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

డీఎంహెచ్‌వో కళావతీబాయి

మహబూబాబాద్, జూన్ 26: లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే సంబంధిత వైద్యులపై కఠిన చర్యలుంటాయని డీఎంహెచ్‌వో బీ కళావతీ బాయి హెచ్చరించారు. బుధవారం ఐడీవోసీ లోని జిల్లా వైద్యాధికారిణి కార్యాలయంలో పీసీపీఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. బాలికలపై వివక్ష చూపితే సహించేదిలేదన్నారు. ఎంటీపీ చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గర్భిణులు పరీక్షలు, లింగనిర్ధారణ, అబార్షన్ కోసం అర్హతలేని వైద్యుల వద్దకు వెళ్లి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ప్రత్యేక పరిస్థితుల్లో గుర్తింపు పొందిన దవాఖానల్లో అవకాశం కల్పించిందన్నారు. స్కానింగ్ సెంటర్‌ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు చేయాలని, అడ్వైజరీ కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104, 108, 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రోగ్రాం అధికారిణి బిందుశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష, వైద్యులు జ్యోత్స్నారెడ్డి, జగదీశ్వర్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి, డీపీఆర్వో ప్రేమలత, జిల్లా డిప్యూటీ మాస్‌మీడియా అధికారి ప్రసాద్, డీసీపీవో లక్ష్మి పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

గోపాలపురం కాలనీ మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జూన్ 26: మహబూబాబాద్ మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో పారిశుధ్యంపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఫోకస్ చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం 11, 19 వార్డుల్లోని పారిశుధ్యం, డ్రైనేజీ పనులను అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ప్రణాళికను రూపొందించి పారిశుధ్య పనులు చేయాలన్నారు. కాలనీల్లో ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులు, సిబ్బంది పరిష్కరించాలని సూచించారు. సమస్య ఏదైనా తనకు సమాచారం అందించాలని చెప్పారు. అలాగే మంచినీరు సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో గుగులోత్ శివ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ క్రాంతి, జవాన్ మధుసూదన్, శ్రీను పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

పెద్దవంగర, జూన్ 26: అనుమానాస్పద స్థితిలో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పోచంపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై బీ మహేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు మేడుదుల పెద్దవెంకన్న(55) రోజు వలే వ్యవసాయ క్షేత్రానికి పశువులను మేపడానికి వెళ్లాడు. అక్కడే అనుమానాస్పదంగా పడి ఉండ గా గమనించిన రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన అక్కడి వైద్యులు పెద్దవెంకన్న మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రున్నాల్ సుమతి** W/o: **రున్నాల్ ఈశ్వర్ సింఘ్, వయస్సు** : 26సం॥లు, **వృత్తి:** గృహిణి, **నివాసం:** ఇ.నెం.7-9/1/T,లింగ్యాతండ,కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైనానూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్రయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: గ్రామపంచాయితీ లింగ్యాతండ -B, (పాత పంచాయితీ బలపాల) మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలోని గల లింగ్యా తండ-B గ్రామపంచాయితీ ఇంటి నెం.7-91/1/T (అసెస్మెంట్ నెం. 1125) లోని RCC కప్పు గల గృహ విస్తీర్ణము : 308.00 చ॥ఫీట్లు, G.I Sheet కప్పు గల గృహ విస్తీర్ణము : 255.66 చ॥ఫీట్లు గృహముతో సహా మొత్తం స్థల విస్తీర్ణము : 303.00 చ॥గ॥ సమము 253.34 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 3170/2024.** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** గ్రామపంచాయితీ ప్రపోజుడ్ రోడ్డు, **పడమర** :మాలోత్ మహేందర్ గారి గృహము, **ఉత్తరం:** గ్రామ పంచాయితీ రోడ్డు మరియు దాత మిగతా స్థలం, **దక్షిణము:** భూక్య లాలు గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ॥ తరి పొలము, 10ఎ॥ రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం॥, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-000

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

డ్రగ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- మత్తుకు బానిసై యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు
- ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్
- జిల్లా, మండల కేంద్రాల్లో అవగాహన ర్యాలీలు
- పాల్గొన్న జడ్జిలు, హెచ్ఎంలు, ప్రముఖులు

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్, పోలీసు సిబ్బంది

పెద్దవంగర: మానవహారంగా ఏర్పడిన ఎంపీపీ సబిత, జడ్పీటీసీ జ్యోతిర్మయి, విద్యార్థులు, ఉపాధ్యాయులు

మహబూబాబాద్, జూన్ 26: డ్రగ్స్ నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, యువతతో పాటు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సభావేదిక వద్ద తెలంగాణ కళాకారులు, పోలీస్ కళాజాత బృందాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నదని, ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మత్తు పదార్థాల నియంత్రణే లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలీసు అధికారులు, సిబ్బంది అలుపెరుగని కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కోసం పోలీసులు నిత్యం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని, అయినా మార్పు రాకపోతే రిహాబిలిటేషన్ సెంటర్స్ వారి జీవితాన్ని తీర్చిదిద్దుతాయన్నారు. మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. మత్తు విక్రయాలు, వాడకం ఎక్కడైనా కనిపిస్తే 100కు సమాచారం అందించాలని, లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, డీసీఆర్బీ వర్టికల్స్ డీఎస్పీలు గంధ్రాతి మోహన్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, విజయ్‌ప్రతాప్, సీఐలు దేవేందర్, సర్వయ్య, బాబురావు, ఉపేందర్, హతీరాం, ఎస్సైలు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యం ముద్దు : సీనియర్ సివిల్ జడ్జి

మహబూబాబాద్ రూరల్: 'డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యం ముద్దు.' దేశం నుంచి డ్రగ్స్‌ను తరిమేయాలని సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొందరు స్వార్థపరులు పిల్లలను మాదకద్రవ్యాల సరఫరాకు వాడుకుంటున్నారని, ఇది చట్ట ప్రకారం నేరమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లా విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో అవగాహన ర్యాలీలు

తొర్రూరు/ కేసముద్రం /నర్సింహులపేట/ డోర్నకల్/ పెద్దవంగర/ గూడూరు/ మరిపెడ/ నెల్లికుదురు/ గార్ల : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మండల కేంద్రాలు, పాఠశాలల్లో తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మట్ట సరిత ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, హెచ్ఎంలు, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం దేశ భవిష్యత్‌కు ప్రమాదమని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్తే జీవితాలు నాశనమవుతాయని పేర్కొన్నారు.

తొర్రూరు: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సరిత

మాదకద్రవ్యాలపై ప్రత్యేక నజర్

జిల్లాలో మాదకద్రవ్యాల అమ్మకం, వినియోగాలపై మానుకోట పోలీసులందరం ప్రత్యేక ఫోకస్ పెడుతున్నాం. మత్తు పదార్థాలు విక్రయించే వారిని అదుపులోకి తీసుకొని ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేస్తున్నాం. కుటుంబాలకు దూరమై కొత్త సమస్యలు తెచ్చుకోవద్దని అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం రూ. 3,11,04,875 విలువైన 124 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నాం. రవాణా చేసిన నాలుగు వాహనాలను సీజ్ చేసి, అందుకు బాధ్యులైన 17 మందిపై కేసులు నమోదు చేశాం. ఈ కేసులకు సంబంధించిన మరో 30 మందిని విచారించాం. రానున్న రోజుల్లో గంజాయి వంటి అక్రమ వ్యాపారాలపై పూర్తిగా దృష్టి సారిస్తాం.

– ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్, మహబూబాబాద్ జిల్లా

నకిలీ విత్తనాలను అరికట్టాలి : సీపీఎం

కురవి, జూన్ 26: జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టాలని, సొసైటీల ద్వారా ఎరువులను సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎస్‌కే మల్సూర్ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏడాది నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని, వాటిని అరికట్టాలని కోరారు. ఎరువులను సొసైటీల ద్వారా సరఫరా చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అర్హులకు తెల్ల రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లను వెంటనే ఇవ్వాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అలాగే పార్టీ ఆధ్వర్యంలో జూలై 4, 5, 6 తేదీల్లో కేసముద్రంలో జిల్లాస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్, మాలోత్ కిషన్‌నాయక్, జంగం ఉప్పలయ్య, కట్ల కృష్ణయ్య, తగరం తిరుపతి, జీ కృష్ణ, పీ మోహన్‌రావు, కొర్ని రాములు పాల్గొన్నారు.

మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాజు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 26: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము దేవేందర్ కాంపెల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా ప్రకటించే పీఆర్సీ ప్రకారం రూ. 26వేల వేతనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిటైర్డ్ కార్మికులకు రూ.ఐదు లక్షల బెనిఫిట్స్ అందించాలని, వారసులకు ఉద్యోగం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాగన్న, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ఆగ్రోస్ కేంద్రం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

విత్తన దుకాణం ఎదుట రైతుల నిరసన

మహబూబాబాద్ రూరల్, జూన్ 26: మండలంలోని సింగారం గ్రామంలో బుధవారం విత్తన దుకాణం ఎదుట రైతులు నిరసన తెలిపారు. బాధిత రైతులు నలమాల పాపయ్య, వెంకట్రానర్సయ్య, లచ్చయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఆగ్రోస్ రైతుసేవా కేంద్రంలో వీఎన్ఆర్ అన్నపూర్ణ వరి విత్తనాలు కొనుగోలు చేశామని, వాటిని తీసుకొని మండెకట్టడంలో కేవలం కొన్ని విత్తనాలు మాత్రమే మొలకలు వచ్చాయన్నారు. తమకు న్యాయం చేయాలని షాపు ఎదుట నిరసన చేశామని, వెంటనే వ్యవసాయ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

గార్ల, జూన్ 26: మహిళలపై దాడులను అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. బుధవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు, చిన్నారులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా సర్వసతి, ప్రధాన కార్యదర్శిగా గోళ్ల సుజాత, సభ్యులుగా విజయ, అనసూర్య, తేజ, పద్మ, నాగమణి, మంగమ్మ, రజిత, వినోద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న శంకర్‌నాయక్

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కేసముద్రం, జూన్ 26: మండలంలోని అమినాపురం గ్రామంలో 3 రోజులుగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నిత్య హోమం, పూర్ణాహుతి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, అంబటి మహేందర్‌రెడ్డి, కోయ్యగూరి యాకూబ్‌రెడ్డి, ఓలం కృష్ణమూర్తి, కముటం శ్రీనివాస్, బచ్చు పరమేశ్వర్, కూన భద్రాద్రి, సంజీవ, చిదురాల వసంతరావు, బాణాల నాగరాజు, జలేందర్, ధరావత్ బాలు, శ్రీరాం సంతోష్ తదితరులు ఉన్నారు.

పంటల వివరాలు నమోదు చేయాలి

నర్సింహులపేట, జూన్ 26: జిల్లా వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి వివరాలు నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనాగారంలో ఆయన పంటల వివరాలు నమోదు చేసి మాట్లాడారు. ప్రతి పంట వివరాలు నమోదు చేస్తే ఉత్పత్తులు అమ్ముకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. పత్తి, పెసర, కంది, వరి, మిరప పంటల వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఏవో మంజూఖాన్, ఏఈవోలు రామకృష్ణ, కరిష్మా రైతులు ఉన్నారు.

పంట వివరాలు సేకరిస్తున్న డీఏవో అభిమన్యుడు

పాఠశాలల బంద్

తొర్రూరు, జూన్ 26: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. దీంతో బుధవారం పట్టణంలోని పాఠశాలలను బంద్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్ధూ మాట్లాడారు. ఏబీవీపీ ప్రతినిధులు మనోజ్, సాయి, రిత్విక్, రవి, సంతోష్, సాయిచరణ్ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో స్కూల్స్ బంద్

దతాలపల్లి: దంతాలపల్లి, పెద్దముప్పారం గ్రామాల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. ఏబీవీపీ మండల కన్వీనర్ మర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలన్నారు. సాయి, సంకిత్, రుద్రేశ్వర్, మున్నీశ్వర్, విజయ్, కిరణ్, రాము, అరవింద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యపై చిన్నచూపు

కేసముద్రం: ప్రభుత్వ విద్యపై సర్కారు చిన్న చూపు చూస్తోందని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో విద్యా సంస్థలను బంద్ చేయించి మాట్లాడారు. నాయకులు నవనీత్, సురేందర్, రవి, శ్రీను, రమేశ్, మధు ఉన్నారు.

'నీట్' దోషులను కఠినంగా శిక్షించాలి

గార్ల, జూన్ 26: నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని టీజీఎస్ జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మోదీ వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మాలోత్ శాంతి కుమార్, భూక్యా పుల్ సింగ్, శ్రీను, రాజేశ్, రమేశ్, హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

తండ్రికి తలకొరివి పెడుతున్న అశ్విని

చిన్నగూడూరు, జూన్ 26: మండల కేంద్రానికి చెందిన యర్రంశెట్టి రవి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుడికి కూతురు అశ్విని ఒకరే ఉండడంతో తండ్రికి తలకొరివి పెట్టింది. చిన్న వయసులో తండ్రిని కోల్పోవడంతో బంధువులు కన్నీరు పెట్టుకున్నారు.

వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలి

తొర్రూరు, జూన్ 26: వ్యవసాయ రంగంపై ఆధారపడిన కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలకు మెరుగైన వేతన చట్టం కావాలని ఎన్నో పోరాటాలు చేసినా, అధికారంలో ఉన్న పార్టీలు అమలు చేయడం లేదన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కార్మికులు, వారి కుటుంబాలకు ఉపాధి మార్గాలు చూపాలన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ కార్మికుడి కుటుంబానికి రూ.12వేలు ప్రభుత్వ సహాయ పథకాన్ని ప్రారంభించాలన్నారు. సంఘం తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి యాకయ్య, వెంకటయ్య, యాకన్న, కొమురయ్య, వెంకన్న, షరీఫ్, మధు పాల్గొన్నారు.

సమగ్ర చట్టంకోసం పోరాడుదాం..

బయ్యారం: వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టం కోసం పోరాడుదామని అఖిల భారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ఉమ్మగాని సత్యం, జిల్లా కార్యదర్శి జగ్గన్న అన్నారు. ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని తహసీలార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, తహసీల్దార్ సదియా సుల్తానాకు వినతి పత్రం అదించారు. కార్యక్రమంలో ప్రజాపంథా మండల సంయుక్త కర్యాదర్శి సూర్యం, నాయకుడు ఎస్‌కే జానీ, శీను, వెంకన్న, నారాయణరెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

బయ్యారం: కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

30న డోర్నకల్ మండల సభ

డోర్నకల్, జూన్ 26: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 30న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బాలూనాయక్ అధ్యక్షతన ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, మండల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు అందరూ కృషి చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 26: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం పట్టణంలోని కంకరబోర్డ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. పాఠశాలలో డీ గ్రేడ్ పిల్లల సామర్థ్యాలను మెరుగు పర్చాలన్నారు. హెచ్ఎంలు వారానికోసారి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లోపాలను సవరించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, హెచ్ఎం మాలోత్ కోట్యా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

'ఉపాధి హామీ'ని రద్దు చేసే కుట్ర

ఇనుగుర్తి, జూన్ 26: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నరసింహారావుకు సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం ఏటా కేటాయించే నిధుల్లో కోతలు విధిస్తూ, ఆ పథకాన్ని నిర్వీర్యం చే